క్లుప్తంగా

డంపింగ్ యార్డులపై దృష్టి సారించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

హనుమంతునిపాడు: పంచాయతీల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు పని చేసేటట్లు చూడాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు గురువారం సాయంత్రం ఎంపీడీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో కొన్ని డంపింగ్ యార్డులు పనిచేయడం లేదు. పారిశుధ్య కార్మికులు సేకరించి తడి పొడి చెత్త డంపింగ్ యార్డులో వేయించాలన్నారు. స్వచ్ఛ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేడట్లు చూడాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో మొక్కలు నాటించాలి. వాటి సంరక్షణ బాధ్యతలో ప్రజలు భాగస్వామ్యులు చేయాలన్నారు. ఈఓఆర్డీ షేక్ మస్తాన్ షరీఫ్, ఏఓ క్రిష్ణారావు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాలు అందించే పథకాలపై అవగాహన కల్గి ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ పథకాలపై పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఈ శ్రమ్. పోస్టల్ బీమా తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఆర్ఐ ప్రదీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, ఏఈ కోటేశ్వరరావు, హెల్త్ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, మెప్మా సీఎం ఎం రఘు, మంద్రు రమేష్, శానిటరీ సెక్రటరీలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత జరిగిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో చైర్మన్ గఫార్, కమిషనర్ డానియల్ జోసఫ్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుంటను ఆక్రమణదారుల నుంచి విడిపించండి

- తహసీల్దార్ సువర్ణకు గ్రామస్తుల ఫిర్యాదు



తహసీల్దార్‌కు అర్జీ అందజేస్తున్న సూదనగుంట్ల గ్రామస్తులు

వెలిగండ్ల: మండలంలోని కంకణంపాడు రెవెన్యూ సూదనగుంట్ల గ్రామంలో సర్వే నంబర్ 581 లో 1.12 సెంట్లు అంటుమన్ను కుంట ఆక్రమణకు గురైంది. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అంటుమన్ను కుంటను ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వీఆర్ఓ, సర్వేయర్ ఆక్రమణదారులకు అనుకూలంగా వ్యవహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుంటను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని సూదనగుంట్ల గ్రామస్తులు పాపాబత్తుని బాల చెన్నయ్య, కొటికల రవికుమార్, పెనుమాల చెన్నయ్య, సిగినం వెలుగొండయ్య తహసీల్దార్ సువర్ణకు అర్జీ రూపంలో ఫిర్యాదు చేశారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



మండల స్థాయి క్రీడలు ప్రారంభిస్తున్న ఎంఈఓలు



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

హనుమంతునిపాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. క్రీడలను ఎంఈఓ జి.పెద్దిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు పెద్దిరాజు, ఎస్ రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడలు ఆడుకోవాలన్నారు. క్రీడలు విద్యలో ఒక భాగమన్నారు. ఆటలో నైపుణ్యతను కనపర్చిన విద్యార్థులకు భవిష్యత్‌లో ఎంతో ఉపయోగం పడతాయన్నారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం బొబ్బరాజు సుబ్బారావు, మండల స్థాయి క్రీడల కో ఆర్డినేటర్ పీడీ షేక్ జిలానీ, అరుణ్, పీఈటీలు రమణయ్య, రమేష్, అహ్మద్, బాషా, జ్యోతి, బాజీబాబు తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీలో ఆడుతున్న విద్యార్థులు

టంగుటూరులో మోస్తరు వర్షం



టంగుటూరు సెంటర్లో వర్షం నీటితో జలమయమైన రోడ్లు

టంగుటూరు: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షంతో గ్రామాల్లో, పొగాకు బోర్డు వద్ద రహదారులు వర్షం నీటితో నిండిపోయాయి. తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న పోతుల చెంచయ్య వెస్టు కాలనీలో రోడ్ల పైకి నీరు చేరింది. వర్షంతో పంటలకు ఎలాంటి నష్టం ఉండదని వ్యవసాయాధికారి స్వర్ణలత తెలిపారు. మండలంలో 20 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

హనుమంతునిపాడు: మండలంలో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు ముమ్మరంగా సాగుతోంది. సంఘ నాయకులు షేక్ నాయబ్‌రసూల్, రాష్ట్ర కౌన్సిల్ పి.రాజ్‌కుమార్, కుడారి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సీతారాంపురం, ముప్పాళ్లపాడు, హనుమంతునిపాడు, వేములపాడు, దాసరిపల్లి, కోటిప్పల పాఠశాలలో 50 మంది ఉపాధ్యాయులు సభ్యత్వ నమోదు చేయించామన్నారు. కేవీ సుబ్బయ్య, శ్రీనివాసులు, రామ్మోహన్, జి.శ్రీకాంత్, మాలకొండయ్య, హజరత్‌రెడ్డి, జి.రామక్రిష్ణ, డి . శ్రీనివాసులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఏపీటీఎఫ్ బాధ్యులు

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



పామూరులో అవగాహన ర్యాలీ చేస్తున్న కేజీబీవీ విద్యార్థులు



హనుమంతునిపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ అధికారులు



హుస్సేన్‌పురంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఈఓపీఆర్డీ సుకుమార్



పెదరాజుపాలెంలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ పందిళ్ల నాగమణి



వేంపాడులో మొక్క నాటుతున్న పొగాకు బోర్డు అధికారులు

వెలిగండ్ల: పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని ఈఓపీఆర్డీ టి. సుకుమార్ అన్నారు.మండలంలోని హుస్సేన్‌పురం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు బాబూరావు, వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరపతయ్య, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పామూరు: పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ గ్రామాలు సాధ్యమని కేజీబీవీ ఎస్ఓ కటకం సజన, జీహెచ్ఎస్ హెచ్ఎం రామస్వామి అన్నారు. పామూరులో గురువారం స్వచ్ఛతా హి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో స్వచ్ఛగ్రామాల నిర్మాణం ఆవశ్యకతను వివరించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛగ్రామాల నిర్మాణంలో భాగస్వాములం అవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పామూరులోని ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వయంకృషి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్, రత్నకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

పొన్నలూరు: గ్రామాల్లో మొక్కలు నాటి పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని కందుకూరు–26 పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి చైన్‌రామ్ మీనా అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వేంపాడులో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షజాతి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలన్నారు. జీవకోటి మనుగడకు మొక్కలే జీవనాధారమన్నారు. గ్రేడింగ్ అధికారి శివకుమార్, బోర్డు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పచ్చదనాన్ని పెంపొందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా తొలుత ఎంపీడీఓ కార్యాలయంలో, కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ కె.లలిత, ఈఓఆర్డీ షేక్ మస్తాన్ షరీఫ్, ఎంపీటీసీ ఉదుముల వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఏఓ క్రిష్ణారావు, సర్పంచ్ కత్తి రాజారావు, మధుసూదన్‌రెడ్డి, ఎస్ఓ ఇందిరా సుహాషిణి, ఏపీఓ కె.వెంకటేశ్వర్లు, టీఏలు, సీసీలు, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్‌పురం: స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి, పెదరాజుపాలెం సర్పంచ్ పందిళ్ల నాగమణి అన్నారు. సీఎస్‌పురంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు, ఫర్నీచర్, రికార్డులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడిచెత్త, పొడిచెత్తపై పాఠశాల చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని సూచించారు. రాజుపాలెంలో సర్పంచ్ నాగమణి పారిశుధ్య కార్మికులను సన్మానించి దుస్తులు అందజేశారు.

ఎస్సైలుగా బాధ్యతల స్వీకరణ



టి.కిషోర్‌బాబు

పామూరు: పామూరు ఎస్సైగా టి.కిషోర్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు ఒన్‌టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న కిషోర్‌బాబు సాధారణ బదిలీల్లో భాగంగా పామూరు ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.



ఆర్.సుమన్

సీఎస్‌పురం(పామూరు): సీఎస్‌పురం ఎస్సైగా ఆర్.సుమన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వీఆర్ నుంచి సీఎస్‌పురం ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా, జూదం, కోడిపందాలు, రేషన్‌బియ్యం, గంజాయి ఇటువంటివి నిర్వహిస్తుంటే సమాచారం ఇవ్వాలన్నారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న బి.ప్రేమ్‌కుమార్ ఒంగోలు వీఆర్‌కు వెళ్లారు.



కె.మాధవరావు

హనుమంతునిపాడు: ఎస్సైగా కె.మాధవరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. కొనకనమిట్ల మండలంలో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై హనుమంతునిపాడు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పులి శివనాగరాజు ఒంగోలు వీఆర్‌కు వెళ్లారు.



శ్రీరాం

కనిగిరి రూరల్: కనిగిరి ఎస్సైగా తాళ్లూరి శ్రీరాం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు వీఆర్ నుంచి బదిలీపై కనిగిరికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన టి.త్యాగరాజు బదిలీపై ఒంగోలుకు వీర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీరాం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక చర్యలు చేపడతానని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పౌష్టికాహార ప్రదర్శనలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ కృపావరం



మాట్లాడుతున్న సీడీపీఓ మాధవీలత



చిలంకూరులో పౌష్టికాహార అవగాహన ర్యాలీ

సీఎస్‌పురం(పామూరు): గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు విధిగా వారు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం, సర్పంచ్ రాధారుక్మిణమ్మ అన్నారు. మండలంలోని అరివేముల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కృపావరం మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీల్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ప్రభుత్వం అందించే వైద్య సదుపాయాలు పొందాలన్నారు. వైద్యశాలల్లో ప్రసవాలు చేయించుకోవడం ప్రమాద రహితమన్నారు. పౌష్టిక పోషకాలు అధికంగా ఉండే కాయకూరలు, ముడిధాన్యాలు తీసుకోవాలన్నారు. సరళారెడ్డి, రజని, జి.భవాని, నాగవేణి అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

మర్రిపూడి: పౌష్టిక ఆహారం తీసుకొని పుటే బిడ్డకు ఆరోగ్యకరమైన జన్మనివ్వాలని సీడీపీఓ డి.మాధవీలత అన్నారు. మండలంలో సెక్టార్ 2 పరిధిలోని గుండ్లసముద్రం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆమె మాట్లాడారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టికాహారం తీసుకోవచ్చన్నారు. పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం తయారు చేసి పంచి పెట్టారు. సూపర్‌వైజర్ బి.సుచరిత, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణకుమారి, తల్లులు పాల్గొన్నారు.

పామూరు: కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, ఎంపీఎస్ పార్వతి అన్నారు. మండలంలోని కంబాలదిన్నె జెడ్పీహెచ్ఎస్‌లో, చిలంకూరు జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు కిశోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

1027 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం జరిగిన వేలంలో 1027 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆలకూరపాడు, అనంతవరం, రావివారిపాలెం, జయవరం, పాలేటిపాడు గ్రామాలకు చెందిన రైతులు 1149 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 1027 కొనుగోలు చేసి 122 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.190, సరాసరి రూ.325.14 పలికింది. వేలంలో 46 మంది వ్యాపారులు పాల్గొన్నారు.



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ. 281.26 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్దకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 1253 బేళ్లను తీసుకురాగా 948 బేళ్లను కొనుగోలు చేసి 305 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.170 పలికింది

మెప్మా ఉత్పత్తుల ప్రదర్శన

కందుకూరు: మున్సిపాలిటీ పరిధిలోని డ్వాక్రా మహిళలు గురువారం స్థానిక మెప్మా బజార్‌లో అర్బన్ మార్కెట్ పేరుతో తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని వివిధ వ్యాపారాలు చేస్తూ, తాము తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. డ్వాక్రా సంఘాల ద్వారా చేసే వ్యాపారాలను అభివృద్ధి చేయడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించేలా అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కె. అనూష తెలిపారు.

పురుగు మందుల వాడకం తగ్గించాలి

కందుకూరు రూరల్: వ్యవసాయ శాఖ సలహాలు పాటించకుండా విచ్చలవిడిగా ఎరువులు, పురుగు మందులు వాడవద్దని ఆత్మ పీడీ జి.శివన్నారాయణ అన్నారు. కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో గురువారం కందుకూరు సబ్ డివిజన్‌లోని ఐదు మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఎక్కువగా పురుగు మందులు వాడటం వల్ల సాగు ఖర్చు పెరిగి మిత్ర పురుగులు నశించి పంటలు దిగుబడులు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. రైతులు దీన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. అలాగే సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులంతా రసాయనిక ఎరువులు క్రమేపీ తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకం పెంచేలా వ్యవసాయ సహాయకులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డి.మాలకొండయ్య మాట్లాడుతూ ప్రధాన పంటకు ముందు నవధాన్యాలు తొమ్మిది రకాల విత్తనాలను సాగు చేసి వాటిని భూమిలో కలియదున్నడం వల్ల భూమి సేంద్రియ కర్బనం పెరిగి భూమిలో సూక్ష్మజీవులు పెరిగి తెగుళ్ల తగ్గుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో వాడే ద్రవ జీవామృతం, ఘన జీవామృతం తయారీ విధానం ఉపయోగాలు వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సి.మారుతీదేవి మాట్లాడుతూ క్రాప్ లైఫ్ సిష్టం అనే యాప్ ద్వారా పంటలకు ఆశించే తెగుళ్ల, పురుగులు, సూక్ష్మధాతు లోపాలు వాటిని యాప్ ద్వారా ఫొటో తీసి పంపిస్తే వాటిని సీనియర్ శాస్త్రవేత్తల ద్వారా వాటి నివారణ చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రతి వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు వారి పరిధిలోని పంట పొలాలను సందర్శించి వాటిని యాప్ ద్వారా ఫొటో తీసి పంపించాలని సూచించామని తెలిపారు. ఇఫ్కో కంపెనీ మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నానో యూరియా, నానో డీఏపీ వాడటం వల్ల భూమి దెబ్బతినదని, పంటకు వేసిన ఎరువు వృథా కాకుండా మొక్క తీసుకుంటుందని వివరించారు. దీని ద్వారా పర్యావరణ కాలుష్యం ఉండదని చెప్పారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ జి.ప్రసాద్ బాబు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.శేషగిరి, పి.అనసూయ, ఇఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IVth ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
I.A. NO: 269 OF 2023
IN
O. S No. 110 of 2023

BETWEEN:
Sri. Bonthu Guruva Reddy and others ...Petitioners/Plaintiffs
AND
Sri. Lachireddy Poornachand and others ....Respondents/Defendants

NOTICE

To,
R14. Sri Kota Naveen S/o Chinnaiah, R/o H.No.5-9, Prakasham district A.P.
R15. Sri Kodali Koteshwara Rao S/o Veera Raghavaiah, R/o H.No. 10-3-72/1, Pidikitivari Street, Chaitanya Techno School, Kandukur village & Mandal, Prakasam district, A.P.
R40. Sri Inturi Chinnabbai S/o Venkateshwarulu, R/o H.No.3-57, BadevariPalem village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.
R43. Smt Battini Rajani W/o B.Bala Krishna, R/o H.No.2-45, Singamaneni Palli village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.
R45. Smt Inturi VenkataSravani W/o Rajesh, R/o H.No.5-23, Badevaripalem village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.
R47. Smt InturiSubhashini W/o I. Sanjeevarao, R/o H.No.2-96B, Badevaripalem Village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.

Take notice that the above named plaintiffs filed suitvidein OS No.110 of 2023 on the file of the HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, for suit for declaration of title and possession and as a consequential relief to declare the registered documents as null and void not binding against the plaintiffs and perpetual injunction against you along with IA No.269 of 2023 and 270 of 2023. The said case is posted to 17-10-2024 at 10-30 A.M. for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
Sd/- KRISHNA KUMAR BEERLA, G.RAVINDER GOUD,
Advocates -Sangareddy.

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
I.A. NO: 270 OF 2023
IN
O. S No. 110 of 2023

BETWEEN: Sri. Bonthu Guruva Reddy and others ...Petitioners/Plaintiffs
AND
Sri. Lachireddy Poornachand and others ...Respondents/Defendants

NOTICE

To,
R14. Sri Kota Naveen S/o Chinnaiah, R/o H.No. 5-9, Prakasham district A.P.
R15. Sri Kodali Koteshwara Rao S/o Veera Raghavaiah, R/o H.No. 10-3-72/1, PidikitiVari Street, Chaitanya Techno School, Kandukur village & Mandal, Prakasam District, A.P.
R40. Sri Inturi Chinnabbai S/o Venkateshwarulu, R/o H.No.3-57, Badevari Palem village, Voletivaripalem Mandal, Prakasam District, A.P.
R43. Smt. Battini Rajani W/o B.Bala Krishna, R/o H.No. 2-45, Singamaneni Palli village, Voletivaripalem Mandal, Prakasam District, A.P.
R45. Smt. Inturi Venkata Sravani W/o Rajesh, R/o H.No. 5-23, Badevaripalem village, Voletivaripalem Mandal, Prakasam District, A.P.
R47. Smt. Inturi Subhashini W/o I.Sanjeevarao, R/o H.No. 2-96B, Badevaripalem Village, Voletivaripalem Mandal, Prakasam District, A.P.

Take notice that the above named plaintiffs filed suit vide in OS No.110 of 2023 on the file of the HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, for suit for declaration of title and possession and as a consequential relief to declare the registered documents as null and void not binding against the plaintiffs and perpetual injunction against you along with IA No.269 of 2023 and 270 of 2023. The said case is posted to 17-10-2024 at 10-30 A.M. for your appearance by person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
KRISHNA KUMAR BEERLA, G.RAVINDER GOUD,
Advocates - Sangareddy

IN THE COURT OF THE HON'BLE IVth ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
O. S No. 110 of 2023

BETWEEN:
Sri. Bonthu Guruva Reddy and others ......Plaintiffs
AND
Sri. Lachireddy Poornachand and others ....Defendants

NOTICE

To,
D14. Sri Kota Naveen S/o Chinnaiah, R/o H.No. 5-9, Prakasham district A.P.
D15. Sri Kodali Koteshwara Rao S/o Veera Raghavaiah, R/o H.No. 10-3-72/1, PidikitiVari Street, Chaitanya Techno School, Kandukur village & Mandal, Prakasam district, A.P.
D40. Sri Inturi Chinnabbai S/o Venkateshwarulu, R/o H.No.3-57, BadevariPalem village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.
D43. Smt Battini Rajani W/o B.Bala Krishna, R/o H.No.2-45, Singamaneni Palli village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.
D45. Smt Inturi Venkata Sravani W/o Rajesh, R/o H.No.5-23, Badevaripalem village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.
D47. Smt Inturi Subhashini W/o I.Sanjeevarao, R/o H.No.2-96B, Badevaripalem Village, Voletivaripalem Mandal, Prakasam district, A.P.

Take notice that the above named plaintiffs filed suitvidein OS No.110 of 2023 on the file of the HON'BLE IVth ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, for suit for declaration of title and possession and as a consequential relief to declare the registered documents as null and void not binding against the plaintiffs and perpetual injunction against you. The said case is posted to 17-10-2024 at 10-30 A.M. for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
Sd/- KRISHNA KUMAR BEERLA, G.RAVINDER GOUD,
Advocates -Sangareddy.

జనరల్ నోటీసు

ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, శంఖవరం పోస్టు, మాచవరం మజరా చింతలపాలెం గ్రామ నివాసి అయిన **మేకల మాలకొండయ్య** కుమారుడు **మేకల కొండలరాజు** అను వారు మాకు ఇచ్చిన వివరములు మేరకు ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది.

ప్రకాశం జిల్లా, మర్రిపూడి మండలం, గుండ్లసముద్రం పోస్టు, రేగలగడ్డ నివాసి అయిన రాచకుంట పాపయ్య కుమారుడు రాచకుంట రామయ్య దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మా క్లయింటుకు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2228/2005 విక్రయించి ఉన్నారు. అయితే సదరు ఆస్తికి లింకు దస్తావేజు అయిన పాపసాని చెన్నారెడ్డి కుమారుడు చిన్న చెన్నకేశవులు వద్ద నుంచి రాచకుంట పాపయ్య కుమారుడు రాచకుంట రామయ్య కొనుగోలు చేసిన రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1208/1986 మా క్లయింటు వద్ద పోయినది. సదరు విషయమును తెలుపుతూ తేది: 01/09/2024న విశాలాంధ్ర దినపత్రికలో పేపర్ ప్రకటన వేసి, తేది: 08/09/2024న కనిగిరి పోలీస్ స్టేషన్ వారి వద్ద నుంచి నాన్ ట్రేసింగ్ సర్టిఫికెట్టు సైతం పొందియున్నారు. కావున ఎవరైనా సదరు లింకు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1208/1986 ఉపయోగించి ఏవైనా అగ్రిమెంట్లు, తనఖాలు, దస్తావేజులు వగైరాలు సృష్టించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. ప్రస్తుతం మా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై లోనును బ్యాంకు/ఎస్.బి.ఎఫ్.సి. నందు తీసుకొనుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తిని గురించి గానీ, మా క్లయింటు హక్కుల గురించి గానీ, సదరు దస్తావేజు గురించి గానీ, కనిగిరి పోలీసులు జారీ చేసిన నాన్ ట్రేసింగ్ సర్టిఫికెట్ గురించి గానీ, విశాలాంధ్ర దినపత్రికలో ఇచ్చిన పేపర్ ప్రకటన గురించి గానీ, మా క్లయింటు తీసుకొనుబోవు లోను గురించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ రోజు నుండి 7 రోజుల లోపు తమ అభ్యంతరములను వ్రాత పూర్వకముగా తగు ఆధారములతో మాకు తెలుపుగలరు. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు లోను తీసుకొనెదరు. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింటును గానీ, బ్యాంకు/ఎస్.బి.ఎఫ్.సి.ని గానీ బద్ధపరచజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా, కనిగిరి సబ్.డి., కనిగిరి మండలం, శంఖవరం పంచాయితీ ఏరియాలోని మాచవరం మజరా చింతలపాలెం గ్రామ సర్వే నెం. 375, వార్డు నెం.1, డోర్ నెం.1/63రు గల ఆస్తికి **హద్దులు. తూర్పు :** సూరె చెంగలయ్య స్థలం **దక్షిణం :** బజారు, **పడమర:** చలువాది సుబ్బారాయుడు గోడ కొంత వరకు, కనిశెట్టి మాలకొండయ్య గోడ **ఉత్తరం :** సానా పిచ్చయ్య గోడ

ఈ హద్దులలోని తూ.ప. ఉత్తరమున అ.28.6లు లేక 9.1/2 గజములు, దక్షిణమున అ.30.00లు లేక 10 గజములు, ఉ.ద. తూర్పున అ.42.00లు లేక 14 గజములు, పడమరన అ. 48.00లు లేక 16 గజములులో గల 147 చదరపు గజములు లేక 122..30 చదరపు మీటర్లు గల స్థలమున్నూ మామూలు ఈజిమెంట్ హక్కులతో సహా.

ఒంగోలు
తేది: 18-09-2024

బొజ్జా సురేంద్ర చక్రవర్తి, కుమ్మరకుంట సుమతి
అడ్వకేట్స్, దేవుడు చెరువు, ఒంగోలు.
సెల్ : 9848440105